# సౌఖ్యరాశి

ధనికొండ హనుమంతరావు

4-3-1919లో తెనాలిలో జన్మించిన ధనికొండ విద్యాభ్యాసం ఏలూరు, గుంటూరు, మచిలీపట్నంలలో సాగింది. బి.ఏ. వరకూ చదివారు. 1940లోనే రచనలు చేయడం మొదలుపెట్టారు. అప్పట్లో ఆయన రాసిన నవలలు "లోకచరిత్ర", "ఇలవేల్పు" యింకా ఎన్నో కథలు, నాటికలు తెలుగు వారి మన్ననలే గాక, కన్నడంలోకి అనువదితమై వారి మెప్పు కూడా పొందాయి. హాస్య ప్రధాన నాటికలు రచించారు. "ఎర్రబుట్టలు" వీరి నాటికల సంకలనం. 1940 దశకంలో చలం రచనలు విస్తృతంగా వస్తూ ఎందరినో ప్రభావితం చేస్తున్న తరుణంలో వెలువడిన కథ యిది. స్త్రీ పురుష సంబంధాలు, నైతిక విలువలు లాంటి అంశాలను భిన్నంగా చూపిస్తూ కథలు, నవలలు వచ్చిన రోజులవి. ధనికొండ శైలి సులభంగా, సూటిగా అర్థమయేలా వుంటుంది. ఈ కథ రచనా కాలం నవంబర్ 1941.

ఫొటోస్టూడియో మేడమీద పచార్లు చేస్తున్న సాంబయ్య అకస్మాత్తుగా వాతావరణంలో కొత్త విశేషాన్ని కని పెట్టాడు. ఆపక్క మేడమీద తనలాగే చల్లగాలిని మేస్తూ, చేతుల్ని పిట్టగోడమీద ఆనించి కింది బజారులో సాగిపోతూండే జనాన్ని చూస్తున్న పదహారు సంవత్సరాల యువతిని సాంబయ్య ఇప్పుడు మొదటిసారి చూడటమే అయినా- ఇదివరలో చలించని అతని మనస్సు చలించింది. కోర్కెలు రేకెత్తేందుకు క్షణాలు చాల్నని తలుస్తూ, అతను ఆమెవైపు దీక్షగా చూడసాగాడు.

అసలే యువకుడు; అందులోనూ భార్య ఇంకా కాపరానికి వచ్చేందుకు పెద్ద వాయిదాలు వేస్తూండటం మూలాన, కఠినమైన బహ్మచర్య రాక్షసికి తన ఆనందాన్ని బలవంతాన బలి ఇవ్వాల్సివొస్తోంది. అసలు ఇంతవరకూ అతని జీవితంలో తనకు నచ్చిన స్త్రీ ఎదురవక పోవటం వల్లనే- అతని ప్రేమా గీమా మొదలైనవి పైకి ఉరకలేదు.

దాదాపు అరగంటసేపు విసుగులేకుండా కోర్కెల్ని ఇముడ్చుకున్న చూపుల్ని ఆమెవైపు ప్రసరింపజేస్తూనే ఉన్నాడు. ఆమె ఎక్కువసార్లు తనవైపు దృష్టి నిలపలేదు కాని- నిగూఢ భావాలతో కూడిన ఆమె చూపులు మాత్రం సాంబయ్యకు అమితోత్సాహాన్ని ఇచ్చినై. ఎన్ని ప్రయత్నాలు చేసయినా ఆమెను అనుభవించాలనే దృఢనిశ్చయమొకటి సాంబయ్యలో ప్రవేశించినది.

ఆమె మేడ దిగిపోగానే స్టుడియోలోకి వెళ్ళి మిత్రుడు భూషయ్యతో ఆతృతగా, "ఆపక్క మేడలో ఎవరూ?" అన్నాడు.

భూషయ్య పకాలున నవ్వి, కోరి కోరి మంచిదాన్నే వెతికావే!" అన్నాడు.

"ఎవరో చెప్తూ"

"బోగంది-"

"ఎంత తీసుకుంటుందీ?"

భూషయ్య జాలిగా చూస్తూ, "ఆమెకు నువ్వేం ఇవ్వగలవూ? సాహుకారు చెలమయ్య కొడుకు దానికి నెల తిరిగేప్పటికి ఆరువందల రూపాయలు ఇస్తాడు. నీ కంపోజిటర్ మొఖానికి అంతంత చూపు లెల్లా చెల్లుతయ్?" అన్నాడు.

## ఆణిముత్యాలు

ఒక్కసారిగా సాంబయ్య ఆశలు అడుగంటినై. నెలకు ఆరువందలు! తనలాటివాళ్ళను ముప్పై మందిని కొనగలదు! అసలు ఆమె కట్టిన చీరెను తాకేందుకే తను అర్హుడు కాడేమో? చలమయ్య కొడుకు!- ఆ అమావాస్యగాడు- నవాసారం వాసనతో యీమెను అనుభవించటం! వాడి బొజ్జ చూస్తేనే ఫుట్‌బాల్ ఆడాలనిపిస్తుంది. అంతకన్న అందమైనవాడూ, అర్హుడూ ఆమెకు యీ విశాల విశ్వంలో ఇంకెవరూ దొరకరా? ఇంతకన్న అన్యాయం ఆమెకు ఇంకేం జరగాలి? అంత సౌందర్యవతి ఆ సాహుకారికి- కోతికి

కొబ్బరికాయ దొరికినట్టుగా లభించింది! తనకే అధికారం ఉంటే ముందు చలమయ్య కొడుకును ఉరితీయించడూ?... కాని ఇప్పుడు రాళ్ళ ఉంగరాలతో మెరుస్తున్న వాడి వేళ్ళ సౌజ్ఞతో తనలాటి వాళ్ళను ఎంతమందినైనా నిలబెట్టగలడు!

మిత్రుడికి ఇతర వివరాల్ని చెప్పకుండానే తలనొప్పి వంకతో సాంబయ్య ఇల్లుజేరుకున్నాడు. ఆమె సౌందర్యాన్ని తలచుకుంటే అతనికి అన్నంకూడా సరిగ్గా సయించలేదు. పడుకున్నా నిద్రపట్టలేదు; అన్నీ ఆమెను గూర్చిన ఆలోచనలే! నిజంగా ఆమె తనకు దక్కుతే- తనకన్న అదృష్టవంతు డెవడుంటాడు? అంత అందాన్ని ఆ బొండుగాడి పాదాల ముందు మాట్లాడకుండా సమర్పిస్తోంది. ఆమె వాడి చేతుల్లో ప్రతి రాత్రీ నలగటం తలుచుకుంటే సాంబయ్యకు అరికాలి మంట నెత్తి కెక్కింది.

ఆమెను పొందేందుకు తనకుగల యోగ్యత ఏమిటి అనే ఆలోచన మాత్రం అతనికి కలగలేదు. కోర్కెలకూ, యోగ్యతలకూ సంబంధం లేకపోవటం కొత్త మాత్రం కాదు.

మర్నాడు సాయంత్రం ఆఫీసు వదలగానే మేడ ఎక్కి ఆమెకోసం చూశాడు. ఆమెకూడా తను ఆక్రమించుకొనే ప్రదేశం ఖాళీగా ఉందేమా అన్నట్టు చూస్తున్నట్టుగా భావించి సాంబయ్య తృప్తిపడ్డాడు. 'నన్ను బాధిస్తావెందుకూ?' అన్నట్టు తను చూసినట్టూ, అందుకు సమాధానంగా ఆమె పెదవులు కదలక పోయినా ఆమె కళ్ళే అన్నింటికీ జవాబు చెప్తూన్నట్టూ కూడా సాంబయ్య భావించి తన ఆశాజ్యోతిని రెండింతలుగా ప్రజ్వరిల్లజేశాడు.

సాయింత్రపుటెండ చకచకా సాగిపోతున్నా అతనికి కదలబుద్ధి పుట్టలేదు. తన ప్రవర్తననూ, కోర్కెల్నీ ఆమె గ్రహించినట్టూ, తనకు అన్ని వరాల్నీ త్వరలోనే ఇస్తుందన్నట్టూ భ్రమించాడు. నిజంగా తను అందమైన వాడనేందుకు, ఇదివరకు మిత్రుల మాటలే కాక, ఈనాడు ఆమె ప్రవర్తన ఇస్తూన్న ప్రోత్సాహమే ప్రబల నిదర్శనం!

సూర్యాస్తమయమైనా ఇంకా గుడ్డివెలుగుతో భూప్రదేశం నిండివుంది.

గాజులు గల్లుమనేట్టు ఆమె చెయ్యెత్తి తనను పిలిచింది. ఇది సాంబయ్యకు అమిత ఆశ్చర్యంగా తోచింది. తన దృష్టి దోషమేమోనని కాస్త అనుమానం గానే వుంది. చిరునవ్వుతో ఆమె మళ్ళీ చెయ్యెత్తి పిలిచింది.. ఈసారి ఆమెది తనకు కోర్కెగా లేదు; ఆజ్ఞగా వుంది.

పక్క మేడను ఆనుకొనే యీమేడ వున్నా ఒకదాని మీది నుంచి ఇంకోదాని మీదికి దూకేందుకు చాలామంది భయపడతారు. పందెం కట్టి కూడా సాంబయ్య ఒకసారి దూకేందుకు భయపడి, చల్లగా జారుకొన్నాడు. కాని యీ క్షణాన అతనికి ప్రాణభయం సంగతే గుర్తురాలేదు. దూకాడు- ఆ మేడమీద పడేదాకా అతని ఉత్సాహం తగ్గనేలేదు. వెనక్కు తిరిగి చూశాడు. తనచేత ఆమె ఎంతపని చేయించ గలిగింది! ఇంకో సమయాన అయితే ఆ దూరం తన మృత్యుదేవత తన కోసం వేచి కూర్చున్న దూరమై తీరేది!

ఆమె నివ్వెరపోయి చూడసాగింది; అసలు అతను

## వెన్నెల (మినీ కవితలు)

**ము**త్యమంత తెలుపు
ముఖమంత వెలుగు / పండు వెన్నెల
పిండారబోసిన వెన్నెల
వెన్నెల్లో ఆడపిల్ల / కొత్త పెళ్ళికూతురు
ఊరంత చీకటి
మా ఇంట్లో వెలుగు / వెన్నెల మా పెరటిచెట్టు
పగలంత నిద్రపోతుంది
రాత్రుళ్ళు మేలుకొంటుంది
వెన్నెల గబ్బిలంలాగే
పక్షులు గూళ్ళు చేరుకుంటున్నై
చీకటి రెక్కలు ముడుచుకొని
వెన్నెల దుప్పటికప్పుకుంది
గాలి చీకటి మాట్లాడుకుంటున్నై
పక్కన ఏవో గుసగుసలు
వెన్నెల తొంగిచూస్తోంది
సముద్రం ఒడ్డున నేను
ఆకాశంలో నువ్వు / వెన్నెల్లో కల
కళ్ళు మూసిన తెరచిన చీకటి
మనసంత వెన్నెల/ఆ అమ్మాయికి చూపులేదు
ఆకాశానికి జబ్బుచేసింది
భోరున వర్షం/ వెన్నెల నీరసించిపోయింది
నింగికి నేలకి పెళ్ళి
ఊరంత సందడి / వెన్నెల స్పెషల్ గెస్ట్

**-చొక్కర తాతారావు**

## నియంత

అమావాస్య ఘడియల్లో / అర్ధరాత్రి సమయంలో
మండుతున్న చితి మంటల్లో
వెకిలిగా నవ్వుతోంది ఆ పుర్రె
అగ్రరాజ్యపు ఉగ్రరూపానికి దేశం నాశనమైనా...
తనకు తాను రాజునని / రాజ్యాలే తనవని
ప్రపంచ అంచుల వెంబడి పరిగెడుతోంది
చెరిగిపోయిన తన సరిహద్దుల్ని మళ్ళీ గీస్తూ
తన శిరస్సునే ఖండించిన ఖడ్గాన్ని
తన రక్తంలోనే శుభ్రపరిచి
వజ్రాల వొరలో భద్రపరిచింది.
తన వారసుల కోసం అని మురిసిపోతూ
ఎంతటి ఏనుగైనా స్మశానంలో పీనుగేనంటూ...
నిశ్శబ్దపు శబ్దాల మధ్య ప్రశాంతంగా కూర్చున్నాడు
కాటికాపరి / సత్యహరిశ్చంద్రుడులా తన కర్తవ్యం
గుర్తుచేసుకుంటూ... / అయినా మనకెందుకులే
అని నిద్రలోకి జారుకున్నాయి
తోటి శవాలు / బహుశా చరిత్రలన్నీ ఇంతేనేమో

## అన్వేషణ

వెలుతురు లేని వెన్నెలరాత్రి
ప్రజలంతా నిద్రిస్తున్న సమయం
ప్రపంచాన్నంతటినీ పాపపు ఎడారి కప్పేసింది
నీళ్ళలో ఈదలేని చేపలు
ఇసుక మేటల్లో ఆడుకుంటున్నాయి
ఆకాశంలో అలసిపోయిన నక్షత్రాలు
వానప్రస్థానికి చేరుకున్నాయి
బ్రతుకు భారమై, భ్రమలకు చేరువై
కన్నీరు కాల్వలై ప్రవహిస్తున్నా
చమురు ఇంకి కొడిగట్టిన దీపాల ఒత్తిని పైకి ఎగదోస్తూ...
కల్లోలమైన కలల కలంలో
విసిరేసిన భావాల సిరాను నింపి
మనసు కాగితంపై ఎర్రటి అక్షరాలు రాస్తూ...
అనంత విశ్వాంతరాళంనకు ఆవలివైపుకు
గమ్యమెరుగని సుదీర్ఘ ప్రయాణంలో ఉండగా...
సూర్యోదయం అయ్యింది, కల చెదిరింది
కవితాధార ఆగిపోయినా...
అలుపెరుగక అన్వేషిస్తున్నాడు కవి
మరొక చీకటి రాత్రికోసం...!

—అనిల్ కుమార్ సోమయాజులు

ఇంత పనిచేస్తాడని తెలుస్తే కొంటెతనానికైనా అల్లాటి ప్రాణాపాయకరమైన పరీక్షను కోరేది కాదేమో? తనకోసం ప్రాణాన్ని ఒడ్డిన యువకుడికన్న తను ఆదరించాల్సిన వాళ్ళు యీ లోకంలో ఇంకెవరున్నారు? ఆమెకు సాంబయ్య మీద అంతులేని అనురాగం యీ క్షణాన అంతు లేకుండా పెరిగింది.

తలొంచుకొని ఏం చేసేందుకూ తోచక నిలబడి వున్న ఆమెను కౌగిలించుకొని ఆ ఎర్రని పెదవుల్ని ముద్దాడాడు. ఆమె మెత్తని రొమ్ము తన రొమ్ముకు తగిలినంతసేపూ అతని నరాలన్నీ తిరుగుబాటుచేసినై. ఈ స్వర్గసౌఖ్యం కోసం తను ఏం త్యాగం చెయ్యకూడదు?

సాంబయ్య ఎంత గడుసువాడోనని లోలోపల సంతోషపడుతూనే ఆమె మెల్లిగా, "ఎవరైనా చూస్తే-?" అంది.

కింది బజారంతా సాంబయ్య కళ్ళకు కట్టినట్టయి ఆమెను వదలి కొంచెం దూరంలో నిలబడ్డాడు. ఆమె వక్షం మీద వదులుగా జారుతూన్న ఆభరణాల్నయినా తను జీవితంలో తాకగలడని ఎన్నడనుకొనానడు?

"ఎందుకు పిలిచావు-?" అన్నాడు.

"మీకు తెలియనట్టు-"

"మరి కిందికి వెళ్దామా?" అన్నాడు. ఇందాకటి ధైర్యం చాలావరకు చల్లారింది. పరాయి ఇంటికి- అందులోనూ వేశ్య ఇంటి మేడమీద తను నిలబడి ఆమెతో మాట్లాడటం ఎవరైనా చూస్తే ప్రమాదమేవెూననే ఉద్దేశం కూడా కొత్తగా అతనిలో పనిచేయసాగింది. వెలుగు సరిగ్గా లేకపోవటం మూలాన కొంత అనుకూలంగా కూడా ఉంది. ఇంతా ఏడ్సి కిందికి రమ్మంటే- ఆమె కట్నం కింద కోరేదాంట్లో ఏ భాగాన్నీ ఇచ్చుకోలేని తన అసమర్థత కూడా నిరుత్సాహ పరిచింది.

"ఇప్పుడా?" అంది ఆమె.

ధైర్యంచేసి, "ఇప్పుడే" అన్నాడు, "నీ అందాన్ని ఇంకెంతకాలం చూస్తూ ఊరుకోను?" అన్నట్టు చూస్తూ.

"ఇప్పుడు కాదు- ఆయన వస్తారు..."

ఆ వెధవ వచ్చి తను కష్టపడి సంపాయించుకొన్న దాన్ని గద్దలాగు తన్నుకుపోతాడు కాబోలు!

"మరెప్పుడు?" అన్నాడు. వేడి రక్తాన్ని బలవంతాన చల్లబరుచుకుంటూ.

ఆమె కొంచెం ఆలోచించి, "రాత్రి పన్నెండింటికి

రండి, మెయిల్‌లో ఆయన పట్నం వెళ్తాడు-" అంది.

ఈ వాయిదాను చచ్చినట్టు ఒప్పుకు తీరాలి! మళ్ళీ యీ నది- నదికన్న ప్రమాదమైన మేడల్ని దూకటం!

"ఈ మేడ దూకటం నా తరం కాదు-"

నవ్వింది. "అక్కర్లేదు. మంచి దోవనే వెళ్దాం-"

ఆమె వెనుకనే వెళ్లాడు. చిన్న సందులోంచి దొడ్డిగుమ్మం వైపు తీసుకు వెళ్ళింది. మేడమీది సౌఖ్యాన్ని అతను మరొకసారి చవిచూశాడు.

"చాల్లెండి- రాత్రికి రండి... ఈ తలుపు మీద మూడుసార్లు కొట్టండి. ఇక్కడ మా దాసీది వుంటుంది. అదే మిమ్మల్ని లోపలికి తీసుకొస్తుంది."

"తల వూపి బైటపడ్డాడు. తను ఎంతో అదృష్ట వంతుడవ్వాల్సింది; ఖర్మంజాలక యీ కంపోజిటర్‌గా తయారయ్యాననుకొన్నాడు. అతని అందం అతనికి వేయి రెట్లుగా తోచింది. మరికొన్ని గంటలకు అతనొక సౌఖ్యరాశిని కరతలామలకం చేసుకుంటాడు! ఒక్కసారి రోడ్డుమీద ఎగిరి గంతేద్దామనిపించింది!

2

సరాసరి భూషయ్య దగ్గరికి వెళ్ళి అతన్ని బలవంత పరిచి కాఫీ తాగించి, ఒక్కసారి మీసం దువ్వి సాంబయ్య సకిలించాడు.

"దీని అర్థం?"

"పిట్టను కొట్టేశాం-"

"అంటే-?"

"మన స్టుడియో పక్కన కొత్తగా గూడుకట్టుకొన్న"

"ఆ బోగంది- జానకట్రా?"

"జానకో, గీనకో- నిన్న నీతో చెప్పలా? ఆమె!"

"అయితే ఎంత అడిగిందీ?"

"నా దగ్గరేముందీ ఇచ్చేందుకు?"

"కార్యరంగం కూడానా-?" అన్నాడు ఆదుర్దాగా.

"లేదు- రాత్రికి-" ఇంత సంతోషకరమైన వార్తను ఎవరి చెవినా పడకుండా చెయ్యలేకపోయింది- అతని ఉత్సాహం. తన గొప్పనూ, అదృష్టాన్నీ ఇతర్లు కనీసం ముఖ్యులు విని- తనను చూసి ఈర్ష్యపడితేనే కాని అతనికి తృప్తి కలిగేట్టు లేదు.

భూషయ్య నిట్టూరుస్తూ, "బతికావులేరా!" అన్నాడు.

"ఏం?"

"చాలా అదృష్టవంతుడివి-"

మాట మధ్యలోనే అందుకొని, "కాక? అదృష్టం

## మనసు

ఇది-
ప్రణయమో ప్రళయమో / ఆరాధనమో ఆవేదనమో
వాదమో ప్రతివాదమో / నాదమో మోదమో
క్రోధమో ఖేదమో / స్వార్థమో పరమార్థమో
రాగమో విరాగమో
త్యాగమో భోగమో
ప్రభవమో విభవమో
తరంగమో తురంగమో
విశ్రాంతమో విక్రాంతమో
ప్రమాణమో ప్రదీపమో
చాపమో శాపమో
ప్రభాతమో ప్రబంధమో
జీవమో జవమో
సత్యమో సత్వమో
కాలమో ఇంద్రజాలమో
తెలియలేనిది తీయనైనది
మరపురానిది మనోజ్ఞమైనది
వాడనిది వీడనిది మనసు!

## జీవితకాలం

కరిగిపోయినా జ్వలించే జీవితం
అరిగిపోయినా పరిమళించే చందనం
కాల ప్రవాహానికి ఎదురొడ్డి
రేపటి తీరానికి చేరుకునే ప్రయత్నంలో
రేయింబవళ్ళు తపిస్తుంది
అనంతమైనది / అనిర్వచనీయమైనది కాలం
విసుగులేనిది / విరామమెరుగనిది జీవితం
కాలం పొత్తిళ్ళలో
ఆశల చిగుళ్ళను చిగురించే జీవితం
మమకార బంధాన్ని ప్రతిబింబిస్తుంది
చేరే తీరమెంత దూరమైనా
దారంతా చీకటి మేఘాలు ముసురుకున్నా
మృత్యువాహ్వానించే వరకు
సత్యాన్వేషణ గావిస్తూనే ఉంటుంది
వెన్నెల వినోదానికి / వేడిమి విషాదానికి
పొందిపోకు క్రుంగిపోకు
నిబ్బరంగా నిలబడుతుంది

-సి. కామేశ్వరరావు

## పదండి ముందుకు

అవును వెళ్తున్నాం
ముందుకు మరెంతో ముందుకు
ప్రకృతిని పరిహసించేంత ముందుకు
నియమాలను నీటిలో కలిపేసేంత ముందుకు
వెనక్కి తిరిగి రాలేనంత ముందుకు

పదండి త్రోసుకు- / అవును నిజమే
పోటీపడి / ఒకళ్ళ నొకళ్ళు త్రోసుకు
నిలబడేందుకు చోటు లేనంతగా
క్రిందపడి పతనమై పోయేంతగా

పదండి పోదాం పైపైకి-
అవును పైకే పైపైకే / ఎంతో పైకి
ఎంతంటే / మన కాళ్ళు నేలమీద ఆననంతగా
మన మూలాలే మరచి పోయేంతగా

ఎక్కడికీ పరుగు
ఏ గమ్యం కోసమీప్రయాస
ప్రతిక్షణం భయం భయం
ప్రతి అడుగులో ఆందోళన
ప్రతి కదలికలో కలవరపాటు
ఎక్కడ ఏ బాంబు ఎలా పేలుతుందో
ఎప్పుడు ఏ సునామీ మనల్ని ముంచెత్తుతుందో

వద్దు వద్దనే వద్దు
మన కొద్దిలాటి మరో ప్రపంచాలు
మాటల గారడితో మాయచేసే ఉటోపిమాలు

కంటి నిండా కమ్మని నిద్ర
మనసునిండా మొక్కవోని ధైర్యం
హాయిగా నవ్వుకోగల జీవితం
మరణంలోనైనా మాయని శాంతి
ఇదే అసలైన ప్రపంచం
కావాలి అదే మన సొంతం.

-మల్లాప్రగడ బాలాత్రిపుర సుందరి

అనేదాన్ని మనం తెచ్చుకోలేమోయ్-" అని అదృష్టం మీద ఒక చిన్న ఉపన్యాసం దంచాడు.

భూషయ్య వీడి అమాయకత్వానికి నవ్వి అన్నాడు: "ఇది విని తరువాత చెప్పవోయ్. మరి సంవత్సరాని కల్లా చక్కటి సంసారాన్ని వెలిగించబోతూన్న వాడికి- నువ్వు చూస్తూ చూస్తూ కండలు తేరిన ఆరోగ్య శరీరాన్ని ఆపరేషన్ల పాలూ, ఇంజక్షన్ల పాలూ చేసుకుంటే ఏం లాభం?"

"చెప్పేది కొంచెం విపులంగా..."

"నీ బొంద... అబ్బాయి! ఇదివరకు ఆమె నీలాటి వాళ్లను ఎంతమందిని చూసిందో! ఆమె దగ్గర సుఖరోగాలు ఉన్న మాటైతే వాస్తవం..."

"అందుకు నిదర్శనం?" అన్నాడు కాస్త భయం తోనే.

"హాస్పటిల్ వాళ్ళను అడుగు; లేకపోతే నీకు నువ్వే తెలుసుకోవాల్సి వస్తుంది" అని ఇంకా యీరకంగా బాధపడ్డ వాళ్ళనీ, సుఖరోగాల్నీ, వాటి కీడుల్నీ ప్రస్తుతం సుఖరోగ నివారణకు గాను పత్రికల్లో ప్రకటింప బడుతూన్న వేల ఎడ్వర్‌టైజ్‌మెంట్లనూ గూర్చి అరగంట సేపు ఉపన్యాసాన్ని దంచి సాంబయ్యను సాగనంపాడు.

సాంబయ్య సంతోషమంతా చచ్చింది. దిగాలుపడి రాత్రంతా మెదడు కరిగేట్టు ఆలోచించాడు. కిందటి సంవత్సరం తనెంత చెప్పినా వినకుండా ఇల్లాటిపనిచేసి, తన మిత్రుడు పడ్డ బాధ, తను వాణ్ని తిట్టిన తిట్లూ, ఖర్చయిన డబ్బూ, తను వాడికి చేసిన చాకిరీ, తరువాత వాణ్ని స్నేహితులంతా జేరి ఏడిపించటమూ మొదలైనవన్నీ జ్ఞాపకమొచ్చినై. ఒకవేళ తనే యీ ఇరుకున పడితే- తిండికీ బట్టకూ సరిపోని తన జీతం డబ్బుల్తో విముక్తుడవటమూ కష్టమే! అంత బాధను అనుభవించటం మాత్రం తనకు ఇష్టమైన పనా? మరి ఆమె కన్నుల్నీ, పెదవుల్నీ, రూపునూ తల్చు కుంటే- మధ్యగా పెట్టని ఆనకట్టయి వన్యమృగాల్లాగు బెదరిస్తూన్న యీ వ్యాధులు గోచరిస్తయ్. నిజంగా భూషయ్య తనకు దేవుడి లాగు చెప్పబట్టి సరిపోయింది కాని- లేకపోతే తనెంత అవస్థల పాలయ్యేవాడు! ఇన్నాళ్లూ నిగ్రహాన్ని పూని తను- మరొక్క సంవత్సరం ఆగలేడూ? - పన్నెండు నెలలు! జీవితంలో కొంత కాలం వృధా ఐపోవాలి కాబోలు! ఇలా విలువైన తన ఆరోగ్యాన్ని బలిపెట్టాలి- ఇంత పెద్ద సమస్య ఆమెకూ తనకూ మధ్య అడ్డం వస్తుందంటే- వ్యవహారాన్ని ఇంత ముదరనిచ్చేవాడు కాదు!

ఇంతకూ తనకు ఆమెమీద ప్రేమ వుందా? నవ్వుకున్నాడు. ప్రేమ యేమిటి? ప్రేమకు వెధవ వ్యాధులు అడ్డమా? ఆ ప్రేమా, గీమా ఉన్నా లేకున్నా తనకు కావాల్సిన ప్రస్తుత సమస్య మాత్రం అదికాదు.

అసలు ఆ భూషయ్యగాడు తన ఆనందానికి సైంధవుడి లాగు అడ్డుపడ్డాడు! వాడే కనక ఆ సుఖ

వ్యాధుల సంగతి చెప్పక పోయినట్టయితే– తను యీ రాత్రి యీ నులక కుక్కిలో పడుకొని విచారించేందుకు బదులు హాయిగా ఆమెతోడి సౌఖ్యాన్ని అనుభవిస్తూ ఉండాల్సింది! పోనీ అంతా అయ్యాక చెప్పినా ఇంత బాధపడేవాడు కాదు. చేతులారా ఎంత ఆనందాన్ని మంట కలపాల్సి వొచ్చింది! ఆ సుఖవ్యాధులు– వాటిని తల్చుకుంటే సాంబయ్యకు గుండెలు జారుతున్నై! ఆ రాత్రంతా కలత నిద్రతో బాధపడుతూనే గడిపాడు.

3

మర్నాడు ఆదివారం ఆఫీసుకు సెలవు. పని లేకపోవటం వల్ల బద్ధకంగా వుంది. ఆరోజంతా రోడ్లన్నీ పిచ్చివాడులాగ తిరిగాడు. స్టుడియో వైపుకు వెళ్ళేందుకే అతనికి కాళ్ళాడలేదు.

ఇంత ఘోరమైన సమస్య ఎదురౌతుందని అతను కలలో కూడా ఊహించలేదు. నిశ్చయంలేక, కుదరక కుమలాల్సి వచ్చింది.

ఒకరాత్రి వృథా! ఆమె తనను ఆహ్వానించకుండా వుంటే అన్ని రాత్రులలాగే గత రాత్రి కూడా వృథా అయిందనే తలపు తనకు కలిగేది కాదు. కాలం విలువనూ, అనుభవంలో వున్న మజానూ ఆహ్వానం తనకు విశదపరిచింది.

ఎలక్ట్రిక్ దీపాలు తమ అవిచ్ఛన్న కాంతితో రాత్రిని పగలుగా చేసేందుకు వ్యర్థ ప్రయత్నాన్ని చేస్తున్నయ్. ఆలోచనతో సాంబయ్య బుర్ర మొద్దుబారిపోయింది. కాలు కాలిన పిల్లిలాగు, గమ్యస్థాన నిర్ణయం లేకుండానే తిరగసాగాడు.

ఒక్కసారి ఆ స్టుడియోవైపుకు వెళ్తే ఏమంత ప్రమాదం? అది తనకు ఇష్టంలేని పనని నిర్ణయించుకున్నాక తనకేం అపాయం? సాంబయ్య తన నిగ్రహాన్ని పూర్తిగా నమ్మి నిన్నటి–దొడ్డిగుమ్మంవైపుకు తనకు తెలియకుండానే వెళ్లాడు. తను గత రాత్రి యీ ప్రదేశానికి వచ్చినట్టయితే అంతులేని ఆనందాన్ని అనుభవించేవాడు! ఒక్కసారి ఆ ద్వారంవైపు చూసి ఉలిక్కిపడ్డాడు. ఆమె తనకోసమే ఎదురుచూస్తూన్నట్టు ద్వారాన్ని ఆనుకొని నిలబడి వుంది. సాంబయ్యకు ఒక్కసారిగా అక్కణ్నుంచి పరుగెత్తాలనిపించింది కాని ఆమె సౌందర్యం అతని కాళ్ళను కట్టేసింది.

"లోపలికి రండి–" అందామె.

మంత్రముగ్ధుడిలాగు ఆమెను అనుసరించాడు. ఆమె పడక గదిలోకి దారితీసింది. ఆ పందిరి మంచము, విలువైన పరుపులూ, పైన ఎలక్ట్రిక్ పంకా, అద్దాల బీరువాలో ఖరీదైన బట్టలూ చూసేప్పటికి సాంబయ్య తను ఎక్కడవున్నదీ కూడా మరిచిపొయ్యే స్థితికి వచ్చాడు. ఆమె నవ్వుతూ కుర్చీని చూపింది; అతను మాట్లాడకుండా అందులో కూలబడ్డాడు.

రెండు నిమిషాల నిశ్శబ్దత సాంబయ్యలో కొత్త ఆలోచనల్ని రేకెత్తించింది. తన ఎందుకు వచ్చాడు? ఎరిగివుండి కూడా ఆ బోనులూ చిక్కుకోవటమా? తన

## నిజమైన దర్పణాలు

నిద్రలో ప్రపంచం మునిగిపోయినపుడు
అంతా ప్రశాంతం / మైకు హోరులు లేవు
వాహన చప్పుళ్ళు లేవు / కనులు అలిసాయి
మేనెప్పుడో అలిసింది / అయినా కనులెందుకో
ఆశై పోతున్నాయి / కలలు కంటున్నాయి
దేనికోసమో
భావి కోసమో, బాధ్యత కోసమో
తపించి పోతున్నాయి
ఆలోచనవుతున్నాయి
సమస్యకు కావాల్సిన
జవాబు కోసం / జ్ఞాపకమవుతున్నాయి
వేదనకు అద్దంగా మిగలడానికి
మనసు పడే వేదన / దేనికోసమో
గమ్యం కోసం కనుల నిరీక్షణో
నిస్తబ్దత గల్గిన జీవనంపై
ఆక్రందననో... / కనులు భారమౌతున్నాయి
ఆలోచనల వేగానికి / మనసు ముద్దవుతుంది
ఒక్కొక్కటిగా వచ్చే
ప్రశ్నల వర్షపు బిందువులకు
మనసెంత తడిసినా
అలసిపోతున్నది
నిదురరాని రాత్రులు
మంచి రోజుకంటే మేలు
ఆరాటం కల్గించి
పోరాటం నేర్పించే
ఆవేదనల ఆలోచనలు
రగిలించే రవ్వలు
నీ ప్రగతికి, నీ ప్రతిభకు
నిజమైన దర్పణాలు

–సిరిసిల్లా గఫూర్ శిక్షక్

నిర్ణయమూ, భయమూ ఏమయినై? ఆమెవైపు చూశాడు. నిశ్చలంగా, నిర్మలంగా నవ్వుతూ తనను కళ్ళతోనే కొంటెగా పలకరిస్తోంది. ఈ అందాల రాణి తనను ఏం చేయించలేదు?

భూషయ్య మాటలన్నీ జ్ఞాపకం వస్తున్నయ్. ఇంకా

## ఒక విధ్వంసానంతరం

కాలం మోసుకొచ్చిన తీపి గుర్తులన్నీ
నిలువెల్లా గాయాలతో
నిస్సహాయంగా అడుగులు వేస్తున్నాయి
కావిళ్ళతో తెచ్చిన అనుబంధాలు
దోసిళ్ళకు చేరకుండా
అంతరాలేవో శుక్రాచార్య నేత్రాలయ్యాయి
పెచ్చులు పెచ్చులుగా ఊడిపడుతున్న అభిమానాలు
తెరలు తెరలుగా తొలగిపోతున్న అనురాగాలు
ఆకులు రాలే కాలంతో ఆత్మీయతలు పోటీపడుతుంటే
ఆప్యాయతలు పడమటి పొద్దును హత్తుకుంటున్నాయి
ప్రతి విధ్వంసం తరువాత ఒక స్మశానం ఆవిష్కర
ణం అయినట్లు
నేనెప్పుడో చిన్నతనంలో ముద్దాడిన నిలువెత్తు
మానవత్వాన్ని
ఇప్పుడు దహనానంతర అస్థికలుగా ఏరుకుంటు
న్నాను
ఏ వ్యక్తిని దర్శించినా నెర్రెలు నెర్రెలుగా
విచ్చుకున్న నల్లరేగడి నేలే
జీరలు జీరలు మారిన కుత్తుకలతో
మాటల పొందికే గానీ మమతల పందిళ్ళేవి?
బ్రతుక్కీ చావుకీ తేడా తెలియని అవాంఛిత స్థితులే
గాని
నాలుగు నవ్వులు పూచే ముఖాలేవి?
జీవితం ఒలింపిక్ పరుగైన తర్వాత
తీయని సంభాషణలు చిలకరించే నిలకడేది?
ఎక్కడ చూసినా కరెన్సీ కట్టల అభ్యంగనాలే తప్ప
కాస్త ఊరటనిచ్చే ఆలింగనాలే కరువయ్యాయి
మనిషి గ్రహాలపై నడయాడుతున్న సంతోషమే కాని
కనుమరుగవుతున్న మానవసంబంధాల నేపథ్యంలో
భూమిపై అతని జాడే ప్రశార్థకమైంది
బ్రతుకు యాంత్రికమైతే మనిషి తాంత్రికమే.

**–వై. హెచ్. కె. మోహన్‌రావు**

సమయం మించిపోలేదని సన్నగా ఆత్మఘోషిస్తోంది. కాళ్ళు కదలమని మొండికేస్తున్నయ్.

"రాత్రి ఎందుకు రాలేదూ?" అంది.

తలెత్తి పిచ్చిగా ఆమెవైపు చూశాడు.

"రాత్రల్లా మేలుకొని మీకోసం ఎదురు చూశాను"

నిజమా? వేలజనాన్ని ఊరిస్తూ, అందకుండా కూర్చొన్న యీమె ఒక రాత్రి నిద్రాదేవికి ఎదురుతిరిగి తనలాటి విలువలేని వ్యక్తికోసం ఎదురు చూసిందా? సాంబయ్య ఎన్నడూ పొందని గర్వాన్ని అనుభవించాడు! తనెంత గొప్పవాడో అర్థమౌతోంది. ఆమె మృదు మధుర వాక్యాలు అతని మిగతా శక్తుల్ని కూడా కట్టిపారేస్తున్నాయ్.

"నామీద కోపమా?"

ఇంతగా తనను ఆదరించి లాలించే వ్యక్తి యీ విశాల విశ్వంలో ఉన్నదని యీ క్షణాన తెలుసుకొన్న సాంబయ్యకు భూలోకంలో ఎంత ఆనందం ఉందో అర్థమయింది.

"కోపం కాదు– పని వుండి..." అన్నాడు.

"అబద్ధం ఆడవోకండి. ఒక్క రాత్రినైనా త్యాగం చెయ్యకుండా ప్రియురాలు ఎలా వస్తుంది? మరి నాకు మాటెందుకు ఇచ్చారు?"

ఆమె ప్రశ్నలకు సమాధానం చెప్పటానికి రెండు నిమిషాలు ఆలోచించాడు.

"నా దగ్గర డబ్బేమీ లేదు–" అన్నాడు, సిగ్గుపడుతూ.

నవ్వింది, "నేను అడిగానా? నాకు డబ్బువుండగా– డబ్బుకోసమే మిమ్మల్ని ఆహ్వానించా ననుకొన్నారా?"

ఎంత తృప్తిగా మాట్లాడింది! తన కుంటి, గుడ్డి సమాధానాలు ఏమీ పనిచెయ్యటంలేదు. కాని భూషయ్య మాటలు ఇంకా దూరాన్నుంచి విన్పిస్తూనే ఉన్నై.

"నాకు నిజం చెప్పరూ?" అంది, తనచేత నిజం చెప్పించే విధానానికి ఉపయోగించాల్సిన కంఠం అదే కాబోలు!

"నన్ను క్షమించు... నేను వెళ్తాను–" కష్టంగా లేచి నిలబడ్డాడు.

అతని చెయ్యిపట్టుకొని కూర్చోబెడుతూ, "క్షమించటం దేనికి? నాకు నిజం చెప్పి వెళ్ళిపోండి" అంది.

కొంచెం ఆలోచించాడు. ఎల్లాగైనా తను బైటపడటమే పదివేలు.

"నన్ను మొగమాట పెట్టవద్దు-"

"అల్లాంటిదేమీ లేదు. నిజం చెప్తే నిర్బంధన ఎందుకుంటుంది?"

"నీకు కోపం వస్తుందేమో?"

"నాకా- ఏమీ రాదు- నిజంగా- చెప్పండి"

బలవంతంగానే అతను మాటల్ని పలికాడు. "నీ దగ్గర... సుఖవ్యాధులు... ఉన్నయ్యటగా?"

"ఎవరు చెప్పారూ?" అంది; ఆ కంఠంలో ఏవిధమైన కోపమూ లేదు.

"ఎవరైతేనేంలే!"

"కాదు-చెప్పండి-"

"ఆ స్టుడియోలోవుంటాడే- భూషయ్య-"

నిర్లక్ష్యంగా నవ్వింది. "ఇదేనా మీ అనుమానం? దానికేనా మీరు భయపడ్డది? నిన్న అనుకున్నాను- మీరు చాలా ధైర్యంగలవారని. భూషయ్య పెట్టిన కబుర్లకు నేను మాట్లాడలేదనేగా అతని కోపం! మంచి స్నేహితుణ్నే సంపాయించారు. అతను మీ అపవిత్రతకు ఎదురై నీతులు బోధించటంలో మాత్రం ఆశ్చర్య మేముంది?"

ఒక్కసారిగా ఆ మాటలన్నీ నమ్మాడు. నమ్మకుండా ఉండలేకపొయ్యాడు. భూషయ్య మీద అతనికి అమిత కోపం వచ్చింది. భూషయ్య చూపుల్లోని ఈర్ష్య అంతా అతని కళ్ళకు కట్టినట్టయింది. ఎంత నాటకమాడాడు!

ఇంకా కొద్దిగా బాధిస్తూన్న అనుమానంతో, "నమ్మనా?" అన్నాడు.

"మిమ్మల్ని మోసంచేస్తే నాకు ఒరిగేదేముంది? కావాలంటే ఒట్టువేస్తా-" ఆ మృదుహస్తం తాకుడుతో సాంబయ్య నరాలన్నీ బిగిసినై. మాడిన అతని కోర్కెలన్నీ క్షణంలో మళ్ళీ చిగిర్చి, వృక్షాలై, ఊడలు కూడా దింపుకున్నయ్.

"అయితే ఎప్పుడు రాను?" అన్నాడు. పూర్తి నమ్మకం అతనికి కుదిరిపోయింది. భూషయ్యలాటి వాళ్ళు వెయ్యిమంది అడ్డుపడ్డా అతను యీసారి ఆగలేని స్థితికి వచ్చాడు.

"ఈ రాత్రికే- ఆయన ఊళ్లోలేరు-"

"ఇంటికి వెళ్ళి భోంచేసి వస్తా-"

"ఇక్కడ భోంచెయ్యండి. ఇంటికి వెళ్తే మీకు చాలా అర్జంటు పనులు ఉంటై-"

సాంబయ్యచేత ఆమె మంచి భోజనాన్ని స్వయంగా తినిపించింది. అతని జీవితానికి చంద్రోదయ సమయంగా తోచింది.

## వైద్యం నైవేద్యం..!!

చేతి నాడిని పరీక్షించి
రోగ నిర్ధారణ చేసి...
'హస్తవాసి' మంచిదనే / నమ్మకంతో మందులిచ్చి
పెద్దలను... పిల్లలను
ఆరోగ్యవంతుల్ని చేస్తారు...!
ధన్వంతరీ వైద్యశాస్త్రాన్ని
అనుభవంతో అధ్యయనం చేసి
తిరుగులేని ఉత్తమ ఫలితాలను
అందరికీ నిరూపిస్తారు...!!
నేటి ఆధునిక వైద్య విధానానికి
నూతన నిర్వచనాన్ని ఆవిష్కరిస్తారు..!
కలిగిన వారి వద్ద ధారాళంగా
రుసుమును వసూలు చేస్తూ...
లేనివారికి ఉచితసేవలందిస్తూ
'మానవసేవే మాధవసేవ'ని భావిస్తూ
అందరిలో కొందరివారై
కొందరిలో అందరివారై...!
నిస్వార్థ సేవాభావాన్ని ప్రదర్శిస్తూ
తమ వైద్యవృత్తికే అంకితమై
తమ ఆదర్శానికి బద్ధులై...!
తమ వైద్యాన్ని అందరికీ నైవేద్యం చేస్తూ
జీవిత పరమార్థాన్ని వైద్యులు
చరితార్థం చేసుకుంటారు...!!
అపవిత్రతను వారు తమ
పవిత్ర భావంతో ప్రక్షాళన చేస్తూ
పండంటి జీవిత కాలాన్ని
నిండుగా అనుభవిస్తూ...!
అందరి హృదయాల్లో చిరస్థాయిగా
సుస్థిర స్థానాన్ని సంపాదిస్తూ
వైద్య వృత్తే తమ ధ్యేయంగా
నిరంతర, నిర్విరామ కృషితో
విశ్రాంతి సైతం విస్మరించి
ప్రశాంత ముఖారవిందంతో
మూర్తీభవించిన మేటి మహనీయులు
నేటి చరిత్రపుటల్లో చిరస్మరణీయులు...!
ఎందరో ప్రముఖ వైద్యశాస్త్ర నిపుణులు
వారందరికిదే అభివందనం...!!

-తంగెళ్ల పాండురంగశర్మ

## విశ్వరహస్యం

**అం**డ-పిండ బ్రహ్మాండం
పూర్ణం - పరిపూర్ణం - సంపూర్ణం
ఎఱుక - బయలు - బట్టబయలు
ఆత్మ - కేవలాత్మ - పరమాత్మ
అచలం - అనంతం - అద్వితీయం
కనిపించేదంతా ఊహా ప్రపంచం
మాటలకందని అనంత విశ్వం
అర్థం కాని సృష్టిక్రమ పరిణామం
ఏనాటిదీ తత్వ రహస్యం
ఎవరికీ తెలియని మహా విడ్డూరం
జాతస్య హి ధ్రువో మృత్యుః
క్షణక్షణం ఆయుక్షీణమే
ఏమి తెలియని ఎడారి ఒంటెలం
ఎందుకో చెప్పలేని ఆరాటం
సుఖం గడ్డిపోచ - కష్టం పర్వతం
యథార్థం గ్రహిస్తే పరమార్థం
అదెప్పటికీ నాకు అర్థమైచావదు
చిత్రవిచిత్ర మాయా ప్రపంచం

**-డా॥ మూల మల్లికార్జునరెడ్డి**

ఇక ఆ రాత్రి అత్తరుల వాసనలతో మత్తెక్కి, తన యవ్వనపు మొదటి అనుభవాలన్నింటినీ ఆమెకే సమర్పించాడు. ఇంక జీవితంలో ఇంత అందమైంది దొరికే అదృష్టం వుంటుందో వుండదో అన్నట్టుగా ఎక్కువ తృప్తినే ఇచ్చాడు.

దాదాపు తెల్లారేదాకా ఆమె సాంబయ్య చేతుల్లో ఆట వస్తువైంది. ఆ ఉద్రేకమంతా తగ్గాక సాంబయ్య మామూలు మనిషయ్యాడు.

"ఇంత మోటు మనుషులని తెలుస్తే పిల్చేదాన్ని కాదు-" అంది నలిగిన బుగ్గల మీద గుంటలు పడేట్టు నవ్వుతూ.

అనుభవమంతా అయ్యాక దాంట్లోని చెడుగులు గుర్తొస్తున్నయ్. దీర్ఘాలోచనతో ఆమె మాటల్ని కూడా సరిగ్గా వినలేదు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?"

"నిజంగా నేను ఆస్పత్రిపాలవను కదా?"

పెద్దగా, విజయసూచికంగా నవ్వి అంది: "బలేవారు! ఏమీ కష్టంలేకుండా ఇంత సౌఖ్యాన్ని ఎల్లా అనుభవించాలనుకొన్నారు? కొన్నాళ్ళపాటు బాధపడతారు..."

సాంబయ్య పక్కనే పిడుగుపడ్డట్టు ఉలిక్కిపడ్డాడు. ఆమె సౌందర్యాన్ని భ్రమించి వద్దనుకుంటూనే గోతిలోపడ్డాడు.

"ఇన్ని అబద్ధాలా?" అంటున్నాడు కోపంతో.

"ఏం- అబద్ధాలాడితే? నేనేం మహా పతివ్రత ననుకొన్నారా? లేక సత్యహరిశ్చంద్రుడి అంశ నాలో వుందనుకొన్నారా? నేను అబద్ధమాడకపోతే గతరాత్రి లాగు యీ రాత్రికూడా ఎంత బాధపడేవారు! నాకోసం మేడదూకినప్పుడే మీ వాంఛ తీవ్రత నాకు అర్థమైంది. ముందు అజీర్ణం చేస్తుందేమోనని రుచికరమైన వస్తువును తృప్తితీరేదాక తినకుండా ఉండగలరా? కష్టంలేని సుఖమూ, చీకటిలేని వెలుగూ జీవితంలో చూడగలమా?"

మెత్తని చెప్పుతో బుద్ధి చెప్పినట్టయింది. ఆ కొద్ది మాటల్లో తనకెంత విజ్ఞానాన్ని వెదజల్లింది! ఐందేమో అవనే అయింది; మొండి ధైర్యంతో సాంబయ్య బాధపడలేదు.

"భయపడొద్దు. రేపటి దానికోసం, యీ రోజును వృధా చేసుకోవటం దేనికీ? నువ్వు బీదవాడి వంటావా? నీ వ్యాధులూ, నీ కష్టమూ ఆచేందుకు నేను వున్నాను. నాకు ఒక్కతెకూ అనుభవించలేనంత డబ్బు వుంది. ఎందుకోగాని నాకు నీమీద తీరని కోరికలు రేకెత్తు తున్నయ్. డబ్బుకోసం శరీరాన్ని అమ్ముకోవటాన్ని ఎరుగని మానవుడు లేడు. నువ్వు జీతానికి ఆఫీసులో పనిచెయ్యటంలా? అల్లాగే నీనుంచి నే పొందిన ఆనందానికి ప్రతిఫలంగా డబ్బుతో కొనగలిగిన సౌఖ్యాల్నీ, పారద్రోలగలిగిన కష్టాల్నీ నేను చేస్తాను. ఇదుగో తీసుకో- వ్యభిచరించేందుక్కూడా అర్హతని వుంది!" అని నిర్లక్ష్యంగా కరెన్సీ నోట్లను సాంబయ్య మీద విసిరింది. జీతానికి ఏడిపించి, ఏడిపించి సగం చిరిగిన రూపాయి నోట్లనూ, మోతమోగని పూటా రూపాయల్నీ ఇచ్చే మ్యానేజరు జ్ఞాపకమొచ్చాడు. ఒక్కసారిగా నరకంలోంచి, స్వర్గంలో పడ్డట్టయింది. మేరుపర్వతాన్ని ఎదురుగా పెట్టుకొని తను విచారించటం దేనికీ? ఈ సౌఖ్యరాశి కోసం త్యాగం ఎందుకు చెయ్యకూడదు?

అత్యంతమైన తృప్తితో, ఆనందంతో- చకచకా కాఫీ హోటలు వైపు నడిచాడు.

■